నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 7 మే 2024 పేజీలు 8


# ఓట్లు వేస్తాం సరే... మా... పై... పట్టింపేది..?

- ఎంతసేపు మా ..పార్టీకి ఓటు వేయండి అనడమేనా..?
- ఫోటో పోజులకోసం తట్ట ,గడ్డపార పట్టడమేనా..?
- పోజుల ఆపి కాస్త కూలీలను ఆదుకోండి
- గ్రామాల్లో పలువురు ఓటర్ల ఆవేదన



జగదేవపూర్,మేజర్ న్యూస్ ; లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఓటర్లను వారి వశం చేసుకోడానికి పలు పార్టీలకు చెందిన నేతలు వారి అభ్యర్థులను గెలిపించుకోటానికి పార్టీలకు చెందిన కార్యకర్తల పాట్లు అంతా ఇంతా కాదు మండలంలోని పలు పార్టీలకు చెందిన బీఆర్ఎస్,కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు పొద్దున లేచిన సమయం నుండి రాత్రి వరకు ఓటర్లు ఎలా చేజిక్కించుకోవాలనే ఆరాటంతో ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారో వెతికి చూసి మరీ వారి వద్దకు వెళ్లి మా.. పార్టీకి ఓటు వేసి గెలిపించండి,మా పార్టీ కి ఓటు వేసి గెలిపించండి అంటూ బుజ్జగిస్తూ వారికి మేం.. అధికారంలో ఉన్నప్పుడు మేం... ఇది చేసాం మేం.. అది చేసాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఏవొక్కరు కూడా ఎండ తీవ్రత పై సూచనలు ఇవ్వక పోవడంతో ఓట్ల కోసం వచ్చి వెళ్లిన న్యాయకులపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఓటర్లు వారి బ్రతుకుదేరువు కోసం ఉపాధిహామీ చెరువు కుంటల వద్దకు వెళ్లిన కూలీల ఓట్లు బుట్టలో వేసుకోవడానికి అక్కడికి వెళ్లి గంపా, పారలు పట్టి నెత్తిన రూమాలు చుట్టి కాస్సేపు ఫోటోలకు పోజులు కొట్టి ఏకంగా వారే పనులు చేపట్టినట్టు సోషల్ మీడియాలో,వాట్సాప్, ఫేస్బుక్ లాల్లో వారి ఫోటోలు అప్లోడ్ చేస్తున్నారే తప్ప వారిపట్ల ఏ ఒక్కరు వారికి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పకుండా కనీసం వారికి నీటి సరఫరా చేసేందుకు ముందుకు రావడంలేదని చెరువు కుంటల వద్ద పనులు చేపడుతున్న పలువురు ఓటర్లు ఆవేదనకు గురవుతున్నారు.వారు మాత్రం ఏ సీ కార్లల్లో తిరగటానికి, మినరల్ వాటర్ తాగటానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయ్ కానీ కూలీలకు ఒక్క మంచినీటి ప్యాకెట్ ఇవ్వటానికి వారి మనస్సు ముందుకు రావడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ.. పార్టీ ఆ పార్టీ అని కాకుండా ఏ.. పార్టీ కార్యకర్తలు అయినా కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అడిగేముందు వారికి కనీసం మంచినీటిని అందించాలని పలువురు ఓటర్లు కోరుతున్నారు.

## 7,8 తేదీలలో అదనపు పోలింగ్ సిబ్బందికి శిక్షణ

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల నిర్వహణ కోసం అదనపు పోలింగ్ సిబ్బందికి ఈనెల 7 8 తేదీలలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో అదనపు పోలింగ్ సిబ్బందికి ఈనెల 7, 8 తేదీలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూచించారు.ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం మాక్ పోలింగ్ నిర్వహణ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో తరచూ వచ్చే సమస్యలు వాటి పరిష్కార మార్గాలు . వివి ప్లాట్లు సీలింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీలింగ్ తదితర అంశాలపై ఎన్నికల సిబ్బందికి రెండు రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు శిక్షణను ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు శిక్షణా సమయంలో ఏవైనా సందేహాలు వస్తే మాస్టర్ ట్రైనర్లు ట్రే?నర్లను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా సిబ్బంది పని చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల విధులకు నియమించిన అదనపు పోలింగ్ సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు.

# చేయ్యి జోరు... కారు స్పీడుకు... విలవిలలాడుతున్న కమలం







- అసంతృప్తితో కార్యకర్తలు.
- ఒంటరి పోకడే కారణమంటున్న పలువురు నేతలు...మూడవ స్థానంలో కమలం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లతో జోరుగా ప్రచారం సాగుతున్న చేయి.
- కార్ స్పీడు పెంచుతున్న గత సంక్షేమ పతాకాలు.
- పార్టీని సమన్వయం చేయాలేని దుస్థితి.
- బీజేపీ పార్టీ కి వ్యతిరేకంగా జోరందుకున్న వ్యతిరేక ప్రచారం.
- కుల సంఘాల పెద్దలతో రఘునందన్ కి వ్యతిరేకంగా జరుగుతున్న రహస్య మంతనాలు అభ్యర్థి అలసత్వం తోనే ....దెబ్బతింటున్న పార్టీ ప్రతిష్ట.
- బీజేపీ ఓటమి ఖాయమనీటూ సాగుతున్న ప్రచారం.

సిద్దిపేట మేజర్ న్యూస్.ప్రతినిధి, ; జరుగబోయే లోక్ సభ ఎన్నికల్లో మెదక్ స్థానం నుండి ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థి మాదవనేని రఘునందన్ రావు ఓటమి తప్పదనీటూ విమర్శలు వెలువడుతున్నాయి.మోడీ ప్రవేశపెట్టిన సంస్కరణల పట్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వెలువడుతున్నప్పటికి మెదక్ స్థానం వాటికి భిన్నంగా ఉంది అంటు ప్రచారం సాగుతోంది.ఆరు గ్యారంటీ లతో జోరుగా ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలలో తనదైన శైలిలో ముద్రవేస్తూ చేయి గుర్తు జోరుగా ప్రచారం సాగుతోంది.తెలంగాణ సాధించిన గొప్ప వ్యక్తిగా తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానాన్ని పొందిన కేసీఆర్ సంక్షేమ పతాకాలతో కార్ గుర్తు ప్రచారంలో స్పీడు పెంచుకుంది.చేయి జోరుకు కార్ స్పీడు కు కమలం తట్టుకోలేక విలవిల లాడుతున్నట్లు చర్చ సాగుతోంది.దీనికి అంతటికీ అభ్యర్థి ఒంటరి పోకడే కారణమనీటూ పలువురు నేతలు వారి అభిప్రాయాలను పంచుకుంటున్నారు.గెలుపు కోసం బిఆర్ఎస్ , కాంగ్రెస్ పోటాపోటీగా పోటీపడటం తో కమలం మూడో స్థానానికి పరిమితం అవుతుందనే చర్చలు జరుగుతున్నాయి.గతంలో సైతం అభ్యర్థి వ్యక్తిత్వాన్ని వ్యతిరేకించి కొందరు బీజేపీ నేతలు బిఆర్ఎస్ లో చేరినట్లు చెప్పుకుంటున్నారు.పగటి పూట బీజేపీ జెండాలు మోసి కండువాలు వేసుకున్న బీజేపీ నాయకులే రహస్యంగా రాత్రి పూట రఘునందన్ రావు కి వ్యతిరేకంగా కుల సంఘాల పెద్దలతో మంతనాలు జరుపుతూ అభ్యర్థి ఓటమికి తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది అభ్యర్థి అలసత్వం తోనే పార్టీ ప్రతిష్ట దెబ్బతింటున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో బీజేపీ ఇంటింటి ప్రచారం నత్త నడక గా నడుస్తుండటమే పార్టీ కార్యకర్తల్లో, నాయకులలో ఉన్న అసంతృప్తికి నిదర్శనం అంటూ చర్చ సాగుతోంది.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రభావితం చేస్తూ గెలుపు కోసం పోరాడుతునీటే బీజేపీ ప్రచారం ఏది అనే అనుమానాలు కలుగుతున్నాయి.ఏది ఏమైనా మెదక్ పార్లమెంట్ స్థానం బీజేపీ కి ఓటమి తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు ఎమ్మెల్యే గా గెలిచి చేసిందేమిటి , ఎంపీగా గెలిచి ఏమి చేస్తాడనే చర్చ ఉంది. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి తగు చర్యలు చేపడితే మోడీ మీద ఉన్న ప్రభావం తో గెలిచే అవకాశాలు ఉన్నట్లు పలువురు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ఉంది.

# నీలం మధు గెలుపుకోసం పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తల ఇంటింటి ప్రచార కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 14వ వార్డులో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిపాడ్ రమేష్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారంనిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా చేతి గుర్తుకే ఓటేయాలని 14 వ వార్డు ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ రమేష్ అభ్యర్థించారు. నీలం మధు నిరుపేద కుటుంబంలో పుట్టి వార్డు మెంబెర్, గ్రామ సర్పంచ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా అంచాలంచాలుగా ఎదుగుతూ ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా మనముందుకు వచ్చాడు. సహాయం కోరి వచ్చే ప్రజలకు కార్యకర్తలలకు మీకు నేనున్నాను అనే భరోసా ఇచ్చే వ్యక్తి మన నీలం మధు అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలనుండి అభివృద్ధి చేసిందేం లేదని అన్నారు కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడీల నరేందర్ గౌడ్, సంగమేశ్వర్ రెడ్డి, దర్జీ రవీందర్, అంకెనపల్లి శివ, గడీల యాదగిరి గౌడ్, ముజీబ్, సురేష్, సంగప్ప, మిరియాల వీరేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో భారీగా 100 మందికి పైగా యువకులు చేరిక

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన పలు యువజన సంఘాలకు చెందిన 100కు పైగా యువకులు.. రామోజీ పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సాయిలు తో పాటు దాదాపు 50 మంది సోమవారం బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా కోణం విట్టల్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ చేపట్టిన అభివృద్ధి పనులను చూసి యువకులు మహిళలు ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు అన్నారు... జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మండల బిజెపి నాయకులు సూర్య ప్రకాష్ అశోక్ వడితే సుభాష్ సుధాకర్ శ్రావణ్ కుమార్.. శ్రీహరి.. కృష్ణ అనిల్.. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చెరువు కుంటలను,స్థలాన్ని కాపాడండి : 2వ వార్డ్ కౌన్సిలర్ వి.గోపాలమ్మ వెంకటయ్య



జిన్నారం మేజర్ న్యూస్:చెరువు కుంటలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి, ప్రభుత్వ స్థలాన్ని కాపడండి అని రెండవ వార్డ్ కౌన్సిలర్ వి. గోపాలమ్మ వెంకటయ్య అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సాయి బాబ టెంపుల్ వెనకాల ఉన్న మీది కుంటలో గత కొన్ని రోజుల క్రితం అక్రమంగా నిర్మాణం చేపట్టిన నిర్మాణాన్ని రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు అందరు కలిసి కూల్చివేత జరిపారు.అయితే మళ్ళీ ఇక్కడ రెండు రోజులనుండి మళ్ళీ అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రెండవ వార్డ్ కౌన్సిలర్ వి. గోపాలమ్మ వెంకటయ్య చెరువు కుంటలలో అక్రమ నిర్మాణం చేపట్టిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల అడ్డుగా చూసుకొని చెరువుకుంటలలో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపడితే అధికారులు స్పందించి కూల్చివేత జరిపారు.మళ్ళీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మళ్ళీ ఇప్పుడు అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారు. మరి ఈ అక్రమ నిర్మాణం జరుగుతుందంటే అధికారులకు ఎంత వాటా వెళ్లిందని ఆరోపించారు. అలాగే ఇప్పటికైనా అధికారులు స్పందించి మళ్ళీ అక్రమ నిర్మాణం చేపట్టిన నిర్మాణాన్ని కూల్చివేత జరిపి, అక్రమ నిర్మాణం జరిపే వాళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు.

# బీరప్ప బస్తీ'లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

## పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ టీ.భాస్కర్

జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఈరోజు 10'వ వార్డు బీరప్ప బస్తీ 'లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వి. చంద్రారెడ్డి , మాజీ వార్డ్ మెంబర్ టీ. భాస్కర్, నవీన్, శ్రీనివాస్, నర్సింహా రాజు , రవీందర్ రెడ్డి , అంజనేయులు , ఝాన్సీ , గౌషా , పరలక్ష్మి , రమ , సురేఖ , హసీనా , సుఖన్య , హఫీజా , ధన్ రాజ్, గోవిందు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# లక్ష్మి నగర్ లో పిచ్చి కుక్కల స్వైరవిహారం

## తీవ్రంగా గాయపడ్డ మహిళలు,యువకులు
## మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన స్థానికులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మి నగర్ లో పిచ్చి కుక్కలు స్వైరవిహారం చేసి నలుగురిని గాయపరిచాయి .మద్యాహ్నం రెండు గంటల సమయంలో అటుగా వెళ్తున్న పావని, లక్ష్మి, సింహాచలం, శ్రీనివాస్ రావు ల పై దాడి చేసి గాయపరిచాయి.స్థానికులు అప్రమత్తమై కుక్కల ను ఎదురించడంతో పరారయ్యాయి.స్థానికులు మున్సిపల్ కార్యాలయం లో ఈ ఘటన పై అధికారుల కు పిర్యాదు చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స అందించారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ వీధి కుక్కలు ఎవరిపై ఎప్పుడూ దాడి చేస్తాయో తెలియని అయోమయం పరిస్థితిలో నెలకొన్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 15 వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో

## పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 15'వ వార్డు లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి 15వ వార్డ్ కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నవీన్ రెడ్డి, వాసు , సింహాచలం , జైరాం , ఢిల్లీ , వాసు, సాయి , మున్నా , ప్రసాద్ , మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 6వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో

## పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతుంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6'వ వార్డు లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి 6వ వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీలో మహిళలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన నాయకులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో

- ఈనెల 8నవిజయవంతం చేయాలని
- టీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదు
- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలో సోమవారం నాడు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నర్సాపూర్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రోడ్ షో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బలవంతంగా టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మేడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేరినట్టుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు స్వార్థపు రాజకీయాలు చేయడం మంచిది కాదని అలా అనుకుంటే మేము కూడా చేయగలమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ నాయకులు మన్సూర్ సింగరాయపల్లి గోపి రమణ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి బోగశేఖర్ బాబ్యానాయక్ సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ నియోజకవర్గం పూర్వం వైభవం రావాలంటే

## కెసిఆర్‌కు బాసటగా వెంకటరామిరెడ్డి గెలవాలి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో ఆదివారం రాత్రి మాజీ మంత్రి హరీష్ రావు రోడ్ షో నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద సమావేశం నిర్వహించి మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా వెంకటరామిరెడ్డి మంత్రి హరీష్ రావు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతు బంధు ఇవ్వలే, రైతు బీమా ఇవ్వలే, న్యూట్రిషన్ కిట్టు, ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ అయిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ కిట్టు, రైతు బీమా, ఆడపిల్లకు పెళ్లి చేస్తే లక్ష రూపాయలు, తూప్రాన్ పట్టణంలోని మున్సిపాలిటీ నూతన భవనం, ప్రతి వార్డులో సీసీ రోడ్లు, రోడ్డు వెడల్పు, బస్టాండ్, ప్రతి మహిళలకు 200 పెన్షన్ 2000 రూపాయలు పెన్షన్, ప్రతి ఇంటికి కేసీఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చెందిందని అభివృద్ధిని చూసి ఉండలేక అబద్ధాల మాటలను నమ్మి కాంగ్రెస్కు గద్దెనెక్కింది కారు గుర్తుకు ఓటు వేసి ప్రజల గెలిపించాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు వెంకట్రాంరెడ్డి కారు గుర్తుకు ఓటు గెలిపిస్తే కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గం మరి ఇంత అభివృద్ధి చెందుతుందని అయన తెలిపారు. వెంకటరామిరెడ్డి ఓటేస్తే అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు గట్టిగా కొట్లాడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను గట్టిగా కొట్లాడి మన నిధులను మళ్లించకుండా ప్రశ్నించే గొంతు ఉండాలని ఉద్దేశంతోనే ప్రతి మహిళ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాజీ కలెక్టర్ చాలామందికి సాయం చేశారు కాబట్టి అలాగేనే ఇంగారాం రెడ్డి గెలిచినట్టయితే అటు ఎంపీగా కొట్లాడుతా ఇక్కడ కలెక్టర్ చేయవలసిన పనులన్నీ చేసి చూపిస్తానని వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు తూప్రాన్ పట్టణంలోని కొంతమంది నాయకులు కౌన్సిలర్లు పార్టీలు మారారు, ఎందుకంటే వాళ్లకు అధికారమే ముఖ్యం అధికారం ఎక్కడుంటే వాళ్ళు అక్కడ ఉంటారు కాబట్టి దొంగ చాటుగా పిట్టలదొరగాళ్లోగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా చాలామంది కాంగ్రెస్ లో చేరి కాంగ్రెస్ మాటలు నమ్మవద్దు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ బట్టలు ఊడదీసి కొడతా అనడం అసలు అయినా ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడా కూడా ఇలాంటి మాటలు మాట్లాడరు ఇలాంటి మాటలు మాట్లాడిన వారికి ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, పట్టణ అధ్యక్షులు సతీష్ చారి, ఉమ్మడి మండలాల నుంచి వారి జన సమీకరణ నిర్వహించారు, తూప్రాన్ పట్టణమంతా గులాబీమయమై అయింది,





# స్నేహితుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శివపూరి కాలనీకి చెందిన కోహిరి నర్సిములు గోల్డ్ స్మిత్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిగా పులిమామిడి రాజును పిలవడంతో వారు హాజరై మిత్రునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదానాతరం కేకును కట్ చేపించి, శాలువాతో సన్మానించారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ మన జీవితంలో మొదటగా మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత గొప్ప వ్యక్తులు ఎవరంటే వారు స్నేహితులు మాత్రమేనని, ఇంత మంచి స్నేహితులు దొరకడం నా అదృష్ట మని ఈ సందర్భంగా తెలియ జేశారు. స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా, కడదాక నీడ లాగా నిను వీడి పోదురా అన్నట్టుగా మన స్నేహం ఈ భూమి మీద ఉన్నంతకాలం ఉండాలని మ నస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి తన చిన్ననాటి మిత్రుడైన నర్సిములుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరికొందరు మిత్రులు బలిగి విష్ణు, యాదగిరి, తాలెల్మ రాము, సోమశంకర్, షకీల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామంలో సోమవారం భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు గ్రామాలలో రైతులు కార్మికులు కర్షకులు ఒకటై ఆశీర్వదించాలన్నారు. భువనగిరి గడ్డపై సిపిఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై ప్రజా సమస్యల పట్ల కమ్యూనిస్టులు కొట్లాడుతారన్నారు. ప్రతి ఒక్కరు సిపిఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటికొండ రవి గ్రామ శాఖ కార్యదర్శి షఫీ పార్టీ నాయకులు బీరయ్య, కనకయ్య, బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్‌లో చలివేంద్రం ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలో గ్రామానికి చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్ జ్ఞాపకార్థంగా తన కుమారుడు మహమ్మద్ అజార్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సోమవారం గ్రామస్తులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని మహమ్మద్ అజార్ ను అభినందించారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో నీటిని వృధా చేయకుండా ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షర్ఫుద్దీన్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాలపల్లిలో జడ్పిటిసి కొండల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : నేడు జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి మద్దూరు మండల జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. సోమవారం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జాలపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బందారం సాగర్, వెంకటేష్, కనకాంబరం, కొమురయ్య, ఇస్తారి, సురేష్ గౌడ్, రజాక్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, భాజపా మాయమాటలకు ఆగం కావద్దు

– కారు గుర్తు ఓటెయ్యండి.



మర్కుక్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో మాయమా టలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, బీజేపి మతాన్ని అడు పెట్టుకుని అధికారంలోకి రావాలని చూస్తుందని, ప్రజలు ఇరు పార్టీల మాయమాటలు నమ్మి ఆగం కావద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసి మంగమ్మ రామచంద్రం,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి రాములు గౌడ్ తో కలిసి మెదక్ బీఆర్ఎస్ పార్లమెంటరీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలు ఇస్తూ గతంలో బీఆర్ఎస్ పాలన, పార్లమెంట్ లో తెలంగాణ సమస్యలపై బీఆర్ఎస్ ఎంపీలు గర్జించిన తీరును ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటు అభ్యర్థించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలలో కరువు కాటకాలు లేక సస్యశ్యామలంగా ఉండే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కరువు వచ్చింది కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకుండా పేద ప్రజల సేవకుడైన మాజీ జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారు, కావున ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపిటిసి గోలి నరేందర్, మ్యాకల కనకయ్య, రాందాస్ గౌడ్, సంతోష్ రెడ్డి, కొండల్ రెడ్డి,లక్ష్మయ్య, ఆంజనేయులు, సుదర్శన్, నర్సింహారెడ్డి,నాగరాజు గ్రామ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ వారి మాటలు నమ్మవద్దు

మెదక్ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు కావాలి

**అసెంబ్లీలో ప్రశ్నించే గొంతు ఉంటేనే కాంగ్రెస్ ముఖ్యమంత్రిని ఆటాడుకోవచ్చు**

తూప్రాన్ మేజర్ న్యూస్: మాజీ మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ హరీష్ రావు పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కలిసి తూప్రాన్ పట్టణంలో భారీ ఎత్తున బస్టాండ్ సమీపంలో బహిరంగ సభ నిర్వహించారు, మాజీ ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డి ఉద్దేశించి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేగులు తీసుకొని మెడలేసుకుంట అంటూ రెచ్చగొట్టే ప్రసంగాలు నిర్వహిస్తున్నారు, రెచ్చగొట్టే ప్రసంగాలతోని గజ్వేల్ గడ్డపైన తూప్రాన్ ప్రజలు నమ్మరని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి లింగరాంరెడ్డిని గెలిపించాలని ఆయన తెలిపారు, ప్రతిపక్ష నాయకునిగా మాట్లాడుతున్నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడుతున్న అంటే దానికి అర్థం ఉంది ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేస్తూ ప్రతిపక్ష నాయకుడిగా మాట్లాడినట్టుగా అబద్దాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బడా అబ్బాయి అంటూ భారత ప్రధానమంత్రిని నరేంద్ర మోడీని కలిసి సంబోధించారు ఇలాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి పని చేస్తాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా చూసిన ప్రభుత్వము కాదు గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండేది ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది కే సి ఆర్ ప్రభుత్వం వచ్చినంక 10 సంవత్సరాలలో ప్రతి ఇంటికి ఉచితంగా నల్ల సిసి రోడ్లు రైతులకు ఉచిత కరెంట్ మనోరహాబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైను తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కింది

# అబ్జర్వర్ సమక్షంలో సీయూల ర్యాండమైజేషన్

**సీయులలో సాంకేతిక సమస్యలు తదిలెత్తితే వెంటనే అదనపు యూనిట్ల ఏర్పాటు.**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ;. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు నేతృత్వంలో సోమవారం సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్ల ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమీక్ష సమావేశమైందిరం లో నిర్వహించిన ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని నారాయణఖేడ్, 24 ,అందోల్ 34,జహీరాబాద్ 29 నియోజకవర్గాలకు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ అదనపు సీ.యూ లు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్ లో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్ కు చేరుకుని తమ వద్ద రిజర్వ్ లో ఉండే సీ.యూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన మీదట సాంకేతిక సమస్యలు ఏర్పడిన సీ.యూల సంఖ్యను బట్టి అదనపు యూనిట్లు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు కలెక్టరేట్లోని ఎన్నికల కంట్రోల్ రూమ్ ఎం సి ఎం సి సెంటర్ పరిశీలించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బార్డర్ చెక్ పోస్టుల పనితీరును ఎప్పుడు వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1950 కి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలన్నారు. ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎఫ్ ఎస్ టి టీం లో పనితీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ గుర్తింపు పొందిన రాజకీయప్రతినిధులు, పార్లమెంటు ఎన్నికల లో పోటీలో అభ్యర్థులు , వారి ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగిన బిజెపి ఎన్నికల ప్రచారం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారం భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ నిర్వహించారు. ఈయొక్క కార్యక్రమం రాయికోడ్ మండల కేంద్ర అన్ని గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని బీబీ బాటిల్ గారికి ఘన స్వాగతం పలికారు అనంతరం వారు ఈసందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అని తెలిపారు సంగాపూర్ గ్రామంలో 40 మందిపైగా బిజెపి పార్టీలో చేరికలు జరిగాయి వారికి సాధారణంగా బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులు రాజు ముదిరాజ్ , మండల ఇన్చార్జి విట్టల్ రెడ్డి, నాయకులు వీరన్న పటేల్ ,నరసింహారెడ్డి, రజనీకాంత్ రెడ్డి కమ్మరి అశోక్ ఉప్పరి అంజయ్య అంగేరి దత్త రెడ్డి ప్రణీత్ రెడ్డి మున్నూరు అనిల్ ఉప్పరి పరుశురాం ఎరుకలి నాగప్ప భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# మర్కుక్ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



మర్కుక్ మేజర్ న్యూస్: మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో సోమవారం డీసీసీ అధ్యక్షులు మాజీ గజ్వేల్ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి నీల మధు గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మోర్సు మహేష్ రెడ్డి,ర్యాకం స్వామి,పెద్దంగారి ఆంజనేయులు , మల్లేష్, నర్సింలు,పుట్టసాయిలు,పుట్ట ఆంజనేయులు,కానమైనా శేఖర్,పుట్ట నర్సింలు, లింగ భాస్కర్ ,గంగాపూర్ యూసూప్ ఖాన్ వార్డు మెంబర్ ద్యావరి ఐలేనీ, పుట్ట రవి,ఆర్.వెంకటేష్ ,పుల్ల కనకయ్య ,శాతంగారి శివ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుజంపల్లి శ్రీనువాస్ ,బిర్పాల్ సింగ్ తదితరులు ఉన్నారు.

# కార్యదర్శిని వెంటనే విదుల నుండి తొలగించాలి



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ఒకే రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తున్న మండల కేంద్రము గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫహీమసాద్ ను వెంటనే విదులనుండి తొలగించాలంటూ మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు బయ్యారం రమేష్ డిమాండ్ చేశారు.ఎన్నికల నిబంధనలను కార్యదర్శి ఉల్లంఘించినట్లు ఆధారాలతో సహా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తానని సోమవారం రోజున విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 5 నాడు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి రోడ్ షో ఉన్న కారణంగా గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ చే గ్రామంలో ప్రధాన వీధుల్లో నీరు పోయడం పై కార్యదర్శికి సమాచారం అందిస్తే తనపైనే మాజీ సర్పంచ్ రంగసబోయిన రాములు, ఎంపిటిసి లక్ష్మి, భర్త మల్లయ్య చే తనపై దాడి చేయించాడనీటూ తీవ్రంగా మండిపడుతూ ఆరోపించారు.

# కెసిఆర్ అంటే రైతులకు కొండంత ధైర్యం

ఇమాంపూర్ సీఆర్ అంటేనే రైతులకు భరోసా – ఇమాంపూర్, కిష్టాపూర్ లలో బీఆర్ ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం,
బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులు మహిళలు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉన్నారని, కెసిఆర్ అంటే రైతులకు కొండంత ధైర్యం అని తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, రెడ్డి పేర్కొన్నారు తూప్రాన్ మండలం ఇమాంపూర్, కిష్టాపూర్ గ్రామాలలో సోమవారం అయన పలువురు పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి భర్త సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండా రైతులందరికీ కేసీఆర్ రైతుబంధును అందించారని .ప్రమాదవశాత్తు చనిపోతే రైతులకు రైతు బీమా ద్వారా తక్షణ సాయం అందించారని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఈ పథకాలు సరిగ్గా అమలు కావడం లేదని తెలిపారు. కేసీఆర్ పాలనలో గ్రామాలలో మహిళలకు ఇబ్బంది లేకుండా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించబడిందని చెప్పారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కరెంటుకు, మంచినీళ్లకు కష్టాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కలెక్టర్ గా ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని, ఇప్పుడు తన పదవిని వదులుకొని ప్రజా సేవ కోసం ఎన్నికల్లో నిలబడ్డారని, విద్యావంతుడైన వెంకట్రాం రెడ్డికి ఓట్లేసి గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే మెదక్ జిల్లాలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని బాబుల్ రెడ్డి ఓటర్లకు సూచించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి పార్టీ కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓట్లేసి కెసిఆర్ కు బలాన్ని ఇవ్వాలని అభ్యర్థించారు. గ్రామాల్లో చెరువుల్లో జరుగుతున్న ఉపాధి పనుల దగ్గరికి వెళ్లి ఉపాధి కూలీలతో సమావేశమై కేసిఆర్ పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు , అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన కేసీఆర్ ను మరిచిపోవద్దని, కారు గుర్తుకు ఓట్లేసి వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో యావపూర్ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంజనేయులు గౌడ్, సత్యనారాయణ గౌడ్ ఇమాంపూర్ మాజీ సర్పంచ్ ఎల్లం , కిష్టాపూర్ ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,మల్లారెడ్డి, అహమద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో పీ.వీ నరసింహారావు కుటుంబాన్ని కలవనున్న ప్రధాని మోదీ..!

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మంగళవారం నాడు హైదరాబాదులో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ శ్రీ పీ.వీ నరసింహారావు కుటుంబ సభ్యులను భారత ప్రధాని నరేంద్ర మోదీ మర్యాదపూర్వకంగా కలవనున్నారు. మాజీ ప్రధాని పీ.వీ సేవలను గుర్తించి పార్టీలకతీతంగా భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడంలో నరేంద్ర మోదీ పాత్ర ఎనలేనిది..! ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పి.వి కుమారుడు, పి.వి ప్రభాకర్ రావు ఆయన కుటుంబ సభ్యులను కలవడం ప్రత్యేకతను సంతరించుకుంది. పీ.వీ కుటుంబాన్ని పలకరించని కాంగ్రెస్ నేతలు..!పీవీ నరసింహారావు కు భారతరత్న అవార్డు ప్రకటించి, అందజేసినప్పటినుండి ఇప్పటివరకు దేశ, రాష్ట కాంగ్రెస్ నేతలు పీ.వీ కుటుంబ సభ్యులను పలకరించకపోవడం విస్మయం కలిగిస్తుంది..! పీ.వీ నరసింహారావు దేశ ప్రగతికి చేసిన ఎనలేని సేవలు మరువలేనివి పీ.వీ తెలుగు రాష్ట్రాలకే కాకుండా యావత్ దేశానికి గర్వకారణం..! భారతదేశాన్ని ఉత్తమంగా అభివృద్ధి చేయడంలో కీలక వ్యక్తిగా మాజీ ప్రధాని పి.వి నరసింహారావు తీవ్రంగా శ్రమించారు..! ఆయన మేధస్సు,అనుభవం భారతదేశ ప్రగతికి కీలక మలుపుగా నిలిచింది..! అస్థిర రాజకీయ, ఆర్థిక పరిస్థితి దేశంలో ఉన్న క్లిష్ట, సంక్షోభ సమయంలో పీ.వీ నరసింహారావు ప్రధానిగా దేశ పగ్గాలు చేపట్టి అభివృద్ధి రథాన్ని ముందుకు కదిలించారు..! పీ.వీ పాలనలోనే భారతదేశం అన్ని రంగాల్లో పురోగమించింది. అద్భుత వ్యక్తిత్వం, అరుదైన విలువలతో పి.వి దేశం కోసం పనిచేశారు..!అంత గొప్ప వ్యక్తి పీ.వీ తెలుగు వారు కావడం మన అదృష్టం అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీని దేశ,రాష్ట రాజకీయాల్లో పటిష్ట స్థాయికి చేర్చడంలో విజయం సాధించారు అనడంలో సందేహం లేదు. అలాంటి ఉన్నత వ్యక్తి కుటుంబ సభ్యులను దేశ, రాష్ట కాంగ్రెస్ పార్టీ నేతలు పలకరించకపోవడం విచారకరం..!
మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు..!
పివి ప్రభాకర్ రావు.
మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ రాగానే రాజ్ భవన్ లో అయనతో కుటుంబ సమేతంగా కలవనున్నట్లు పీ.వీ ప్రభాకర్ రావు తెలిపారు. తమ తండ్రికి భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం అందడంలో ఎంతో కృషిచేసిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుకోవాలనీ గతంలో ఒకసారి తమతో కలవాలనుకుంటున్నాం అన్న సందర్భానికి అనుగుణంగా ఈ సమావేశం ఉందని ఆయన తెలిపారు.

# మీడియా ప్రతినిధులకు శిక్షణ శిబిరం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ హాల్ లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి ఎంసిసీ, ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ), సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన/శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలలో ఎంసిసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్ గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓఅఓఅ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ , ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చాన్నేళ్లలో, సోషల్ మీడియా లో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో 24ఓ7 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది.సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యుట్యూబ్ ల ద్వారా ప్రచారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బృందం నిత్యం పరిశీలిస్తూ ఎంసిసి నిబంధనలు అతిక్రమించినచో సంబంధిత వ్యక్తులు,మీడియా పై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలింగ్కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు ఏదేని అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వాల్సి ఉంటే ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ పొందిన తదుపరి ప్రచురించాలని వివరించడం జరిగింది. అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను ఎంసీఎంసి, సోషల్ మీడియా బాధ్యులు, మాస్టర్ ట్రైనర్ నివృత్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి కే రామచంద్ర రాజు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

–పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్



సదాశివపేట మే 6 జనం సాక్షి : సదాశివపేట పట్టణంలో సోమవారం నాడు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి మద్దతుగా సదాశివపేట పట్టణంలో మునిసిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఉన్నత చదువులు చదివిన వ్యక్తి మన ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 ఏళ్ల పాటు సేవలందించి అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఒకవైపు అధికారిగా సేవలందిస్తూనే మరోవైపు సహాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని పేర్కొన్నారు. తన సొంత నిధులతో 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తానని నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించడంతోపాటు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఉద్యోగా మేళాలు యువత కలల సహకారం చేసేలా నిర్వహించే వ్యక్తి వెంకటరామిరెడ్డి అని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సిఎం కెసిఆర్ ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన వ్యక్తి వేంకట్ రామిరెడ్డి అని ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింత ఆనంద్, సున్నం కిరణ్, మధునాల నర్సిములు, చిలకపల్లి రాములు, గొంగ సిదిరాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులు, ఎన్నికలకు సంబంధించిన ఇతర విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లతో సెల్ కాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది కొరకు ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు విషయాన్ని సరైన అవగాహనతో కొనసాగించాలని, పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించడానికి వారికి తగు సూచనలు చేశారు.



# సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ పెద్దపీట : శేరి సతీష్ రెడ్డి

- హౌసింగ్ బోర్డ్ నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఫోర్త్ ఫేస్ వెంచర్ 2లో సమస్యలు పరిష్కరిస్తాం
- మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృాఎద్ధి కోసం నిరంతరం కృాఎషి చేస్తుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అల్పాదయ వర్గాలు ఫేస్ 2 పలువురు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీని అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు ఫోర్త్ ఫేస్ లోని వెంచర్ 2 లో నెలకొన్న సమస్యలను ఎన్నికల తర్వాత పరిష్కరిస్తామని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణలో స్థిర పడిన 26 కులాలను అన్యాయంగా ఓసి జాబితాలో చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఆకర్షితులై శెట్టి బలిజ ఉద్యమ నాయకురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె



మనిషా రెడ్డి ధనలక్ష్మికి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇతర పార్టీల చెందిన పలువురు మహిళా నాయకురాళ్ళు పుష్ప వేణి, కృాఎష్ణ కుమారి, దేవి, పద్మ, లక్ష్మి వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 26 కులాలకు చెందిన వారిని అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఓసి కులాల్లో చేర్పించడం మూలంగా తమకు తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో చేరిన 26 కులాల పోరాట నాయకురాలు ధనలక్ష్మి తెలిపారు. తాము కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం కృాఎషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్యారాణి ,టి ప్రవీణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు, రజిత డివిజన్ అధ్యక్షురాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, మేకలు మైకల్, రాజేష్ గౌడ్, అప్పారావు, సూరిబాబు , అనిల్ రెడ్డి, శేషగిరిరావు, నితీష్ గౌడ్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించుకుందాం ఏకాంత్ గౌడ్

-పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ

-బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని గెలిపించుకుంటే మన ప్రాంతాన్ని అభివృాఎద్ధి చేసుకోవచ్చని శేర్లింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ రిక్షాపుల్లర్స్ బిజెపి యువ నాయకులు బొజ్జ అనిల్, అశోక్ లు డివిజన్ ఎలక్షన్ ఇంచార్జ్ నాగేశ్వర్ రావు , డివిజన్ ఇంచార్జ్ ఏకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో ఎంపీ రంజిత్ రెడ్డికి వివేకానంద నగర్ డివిజన్ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల్, భాస్కర్, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, చలపతి రావు, నాగరాజు, నవీన్, అశోక్, మర్ల శ్రీను, వినోద్, తదితరులు పాల్గొన్నరు.

# హామ్స్‌టెక్‌లో గ్రాఫికో 2024 మొదటి వార్షిక డిజైన్, విజువల్ ఆర్ట్స్ ప్రదర్శన



హైదరాబాద్ మేజర్ న్యూస్ : క్రియేటివ్ ఎడ్యుకేషన్‌లో ప్రముఖ సంస్థ అయిన హామ్స్‌టెక్ కాలేజ్, గ్రాఫికో వార్షిక గ్రాఫిక్ డిజైన్ ఈవెంట్‌ను నిర్వహించింది. ప్రతిభ యొక్క అసాధారణ ప్రదర్శన అతిథులు మరియు న్యాయనిర్ణేతలపై శాశ్వత ముద్ర వేసింది. నాగార్జున హిల్స్ క్యాంపస్‌లోని హామ్స్‌టెక్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సృాఎజనాత్మకత మరియు సాంకేతికత యొక్క కలయికను డిజైన్ ఔత్సాహికులు మరియు పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు ప్రతి విద్యార్థి యొక్క వ్యక్తిగత దృాఎక్పథం మరియు నైపుణ్యాన్ని ప్రతిబింబించే విధంగా అవార్డు గెలుచుకున్న డిజైనర్ , గ్రాఫిక్స్ గురువు కైలాష్ నాయక్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను సాధించారు. సంస్థ వారి సృాజనాత్మకత యొక్క సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి వారిని ప్రోత్స హించే లక్ష్యంతో అవార్డు వేడుకనిర్వహించారు ఈ సందర్భంగా అజితా రెడ్డి మాట్లాడుతూ , గ్రాఫికో అనేది పరిశ్రమ నిపుణులు మరియు నిపుణుల ముందు తమ ప్రతిభను ప్రదర్శించడానికి వర్ధమాన డిజైనర్లకు ఒక మాధ్యమం. ఈ ఈవెంట్ వారి బలాలను గుర్తించడంలో మరియు వారి జ్ఞానం ప్రకారం ఆచరణాత్మక అనుభవాన్ని పొందడంలో వారికి సహాయపడుతుంది. గ్రాఫికో అనేది విద్యార్థుల అభ్యాసానికి నిదర్శనం మరియు ఒక ఈవెంట్ హిట్ కావడానికి అవసరమైన ప్రతిదాన్ని కలిగి ఉంది!హామ్స్‌టెక్ విద్యార్థులు తమ ప్రతిభను మరియు నెట్‌వర్క్‌ను పరిశ్రమ నిపుణులతో ప్రదర్శించడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందించింది. సెలబ్రిటీ మెంటార్‌ల మార్గదర్శకత్వంలో వారిని పరిశ్రమకు సిద్ధంగా ఉండేలా చేయడం మరియు రాణించేలా చేయడం ఈ ఈవెంట్ లక్ష్యం.సృాఎజనాత్మక విద్యా రంగంలో 30 సంవత్సరాలుగా ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫోటోగ్రఫీ, బేకింగ్ మరియు మరెన్నో పోటీ పారిశ్రామిక రంగాలలో 26,000 విద్యార్థులకు విద్యను అందించామని నీతా లుల్లా, షబ్నం గుప్తా, అవినాష్ గోవారికర్ మరియు కైలాష్ నాయక్ వంటి ప్రముఖ సలహాదారులతో, హామ్స్‌టెక్ విద్యార్థులు పరిశ్రమ లెజెండ్‌ల నుండి నేర్చుకునేలా చేస్తుంది. హామ్స్‌టెక్‌లో, పరిశ్రమ నిపుణులు మరియు అధ్యాపకుల పూర్తి మద్దతుతో విద్యార్థులు తమ డొమైన్ అధ్యయనాన్ని అన్వేషించడానికి మరియు నేర్చుకోవడానికి స్వేచ్ఛను కలిగి ఉంటారు. వృాఎత్తిపరమైన ప్రపంచం యొక్క ఎప్పటికప్పుడు మారుతున్న డిమాండ్లను తీర్చగల అటువంటి ఆప్టిట్యూడ్ మరియు నైపుణ్యాలను పెంపొందించడానికి వారు శిక్షణ పొందుతారు అని అన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం : జగదీశ్వర్ గౌడ్

భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రంజిత్ రెడ్డి గెలువుతోనే చేవెళ్ల అభివృాఎద్ధి సాధ్యమవుతుందని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ సాయి నగర్ ఈస్ట్ కాలనీలకు చెందిన వందల మంది కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, జి.ప్రభాకర్, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బత్తిన వెంకటేష్ గౌడ్, నరసింగరావు, దొడ్ల భారత్ గౌడ్, .రఘు, శ్రీనివాస్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, అంజిబాబు, రామారావు, సుబ్బారావు, సంతోష్ బిరాదర్, శ్రీధర్, శేఖర్, గంగాధర్ గౌడ్, లింగమ్ గౌడ్, జానీ గౌడ్, భగవాన్, రమేష్, మోహన్ ప్రసాద్, గోవర్ధన్, నిఖిల్, దినేష్, చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్, సోమయ్య గౌడ్, యశ్వంత్, చరణ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా కొండా వెంటే : కొండా సంగీతారెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి వెంటే ఉన్నారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. సోమవారం ఆమె మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట్, మాణిక్యమ్మ గూడా, కేకే బస్తి, సుబాన్ పూర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధ ఆసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయని అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని సంగీతారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో సుస్థిర పాలన మోడీతోనే సాధ్యం

- చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి పార్లమెంట్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం లో పాల్గొని భారతీయ జనతా పార్టీ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నా వంగా మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనకు ప్రజలు తీరిగి స్వాగ తీస్తున్నారని, మోడీతోనే దేశం అన్ని రంగాలలో పురోగమిస్తుందనీ అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది ప్రధాని మోడీ మాత్రమే అని , మెరుగైన పాలనకు మూడో సారి ముచ్చటగా మోడీని స్వాగతం పలకాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందరన్ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ గౌడ్, చీర గణేష్, పాముల మల్లేష్, చీర ఓం ప్రకాష్, వనం గిరి, పాలెం శ్రీకాంత్ గౌడ్, లోతుకుంట శేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కోయిలకొండ సాయి, బసంత్, మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం : గడ్డం రజిత్ రెడ్డి

వివేకానంద నగర్ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృాద్ధి సంక్షేమం జరుగుతుందని.. రైతులకు ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి సమక్షంలో వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి సురేష్ కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ గౌడ్, దీనెష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకోండి...కిడ్నీల వైఫల్యంతో బాలిక

**దాతగా మారిన తల్లి ఆపరేషన్ కు 20 లక్షల ఖర్చు .సహాయం కోసం ఎదురుచూపు**





DIRECTORATE OF GOVERNMENT EXAMINATIONS : TELANGANA STATE
S.S.C PUBLIC EXAMINATIONS - MARCH - 2024

MARKS MEMO

| SUBJECT |
| --- |
| FIRST LANGUAGE |
| SECOND LANGUAGE |
| THIRD LANGUAGE |
| MATHEMATICS |
| SCIENCE |
| SOCIAL STUDIES |

CUMMULATIVE GRADE POINT AVERAGE (CGPA): 9.7

అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; ప్రగ్యశ్రీ 15 సంవత్సరాలు తండ్రి సత్యనారాయణ తల్లి పుష్పలత గత ఏడు సంవత్సరాలుగా రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నారు కాళ్ళ వాపుతో ప్రారంభమైన ప్రగ్యశ్రీ కిడ్నీ ఫెయిల్యూర్ జర్నీ 2023 ఆగస్టు నెల నుండి డయాలసిస్ కు పరిమితం చేసింది.హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ప్రగ్యకు చికిత్స అందిస్తున్నామని తన బిడ్డకు కిడ్నీ డోనర్ తానేనని ఆపరేషన్ ఖర్చు భరించలేక ఆర్థిక సహాయం అర్థిస్తున్నామని తల్లి పుష్పలత తెలిపారు.ప్రగ్యకు కిడ్నీ మార్పిడి కోసం టెస్టులు జరుగుతున్నాయని జూన్ నెలలో ఆపరేషన్ ఉంటుందని వైద్యులు చెప్పినట్లు పుష్పలత వెల్లడించారు, ఈలోగా పాప కిడ్నీ మార్పు కోసం ఆర్థిక సహాయం అందించాలని వేడుకొన్నారు. ఏడాది కాలంగా ప్రగ్యశ్రీ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నా సరే డయాలసిస్ తీసుకుంటూనే పదో తరగతి ఫలితాల్లో 9.7 సాధించిందని ఆరోగ్య సమస్యలు లేకపోతే చదువులో మరింత రాణిస్తుందని తల్లి పుష్పలత కన్నీటి పర్యంతమయ్యారు, దాతలు సహృదయంతో స్పందించి ప్రగ్యశ్రీ కిడ్నీ ఆపరేషన్ విజయవంతం చేస్తే వచ్చే ఏడాది ఇంటర్ లో తన ప్రతిభను కనబరుస్తుందని చదువు విషయంలో తన కూతురు పట్ల ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.సహాయం చేయదలుచుకున్న వారు గూగుల్ పే ఫోన్ పే కలిగిన 7893528773 నెంబరుకు సహాయం చేయవలసిందిగా కోరారు.

# కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఫెయిల్

**అంతంత మాత్రమే హాజరైన ప్రజలు, కార్యకర్తలు**



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ ; నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ అట్టర్ ఫ్లాప్ ఫెయిల్ అయిందని అదే పార్టీకి చెందిన నాయకులు గుసగుసలాడుకున్నారు. ఈ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు అయితే ఈ మీటింగ్ కు వందలాదిమంది ప్రజలు, కార్యకర్తలు వస్తారని కాంగ్రెస్ నాయకులు ఆశించారు. అయితే ప్రజలు. కార్యకర్తలు అంతంత మాత్రమే రావడంతో వచ్చిన ప్రజలు మాత్రం నిరుత్సాహం చెందారు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రసంగం సైతం ప్రజలను ఆకట్టుకునే విధంగా లేకపోవడంతో ప్రజలు, నాయకులు మీటింగ్ వినడానికి అంతగా శ్రద్ధ చూపలేదు.

# ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

- -జల్సాల కోసం ఆన్లైన్లో అప్పులు చేయరాదు
- -వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి
- -సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- -జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్





జగదేవపూర్,మేజర్ న్యూస్. ; ఎన్నికల సంఘం నియమావలికి విరుద్ధంగా వ్యవరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కానీ అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ మద్యం, డబ్బులు ఆశ చూపి నట్లైతే వెంటనే యాప్ మొబైల్ ప్లే స్టోర్ ద్వారా సమాచారాన్ని అందిస్తే విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున జగదేవపూర్ మండల కేంద్రంలో ఎస్ ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచేందుకు కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబంగా మోటార్ సైకిల్ నడిపే వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవసలని, భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సి విజిల్ యాప్, గంజాయి మత్తు పదార్థాల,మూఢనమ్మకాలు, సైబర్ నేరాలపై తదితర అంశాలపై అవగాహన ప్రజలకు ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా కల్పించారు.అంతే కాకుండా ఎన్నికల సందర్భంగా ఓటర్ల కు నిబంధనలను ఉల్లంఘించి డబ్బులు,మద్యం ,మభ్యపెట్టినా లాంటి చర్యలకు పాల్పడ్డ ఎలక్షన్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, బాల బాలికలు, పోలీసులు పాల్గొన్నారు.

# సర్ప్రైజ్ వాహనాల తనిఖీలలో భారీ నగదు సీజ్

**వన్ టౌన్ సీఐ లక్ష్మీ బాబు**




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట వన్ టౌన్ సిఐ లక్ష్మీబాబు, సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సోమవారం రోజున సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా యం. రమేష్, సిద్దిపేట పట్టణం, తన మోటార్ సైకిల్ లో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళుతున్న డబ్బులు 8,62,000/- గల వాటిని సీజ్ చేయడం జరిగిందనీ, సిహెచ్ రాములు, గ్రామం చౌదారం, అతని మోటార్ సైకిల్ లో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్ళుచున్న డబ్బులు 6,00,000/- రూపాయలను సీజ్ చేయడం జరిగిందనీ వన్ టౌన్ సిఐ లక్ష్మి బాబు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట పట్టణంలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పై సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు. అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు.

# ఘనంగా బసవేశ్వరుని విగ్రహావిష్కరణ



రేగోడు సూర్య-సూర్య మేజర్ న్యూస్ : మండలకేంద్రమైన రేగోడ్ లో సోమవారం బసవేశ్వరుని విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. బసవేశ్వరుని చిత్ర పటంతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. బాల్కి పిఠాధిపతి బసవలింగ పట్టదేవరు, బిచ్కుంద పిఠాధిపతి సోమయప్ప మహారాజ్ లు జెండా తో పాటు విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం వారికీ నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వారు మాట్లాడారు. బసవేశ్వరుడు అందరి వాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని అడుగుజాడల్లో నడుకకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు పెట్లోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర నాయకులు గుండప్ప, జిల్లా, స్థానికి నాయకులు,భక్త జనం తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ ఎస్పీ అందోల్ ఆర్డీఓ

పుల్కల్ మేజర్ న్యూస్; మండల పరిధిలో జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు ఆందోల్ ఆర్డీవో పాండు లు కలిసి చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామం మరియు చౌటకూరులోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి రెవెన్యూ మరియు పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఎన్నికల ఏర్పాట్ల గురించి అధికారులకు ఆదేశాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. వీరి వెంట జోగిపేట సీఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై శ్రీకాంత్, చౌటకూర్ తాసిల్దార్ ఈశ్వరి రాణి ఉన్నారు.